

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 141 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 18, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## పాస్టర్లకు గుడ్‌ఫ్రైడే శుభవార్త

### గౌరవ వేతనం కోసం 30 కోట్లు విడుదల

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

గుడ్‌ఫ్రైడే ముందు రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. నెలకు రూ.5వేలు చొప్పున గౌరవ వేతనం విడుదలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,427 మంది పాస్టర్లకు 2024 మే నుంచి నవంబర్ వరకు 7 నెలల కాలానికి రూ.30 కోట్లు విడుదల చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది. అందులో భాగంగానే పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం నిర్ణయించారు. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35, 000 చొప్పున లబ్ది చేకూరనుంది. ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది.





# చివరి దశలో చరిత్రహీనత !





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

గతంలో గుజరాత్ అల్లర్లలో స్నేహితులుగా ఉండి నేడు వక్ఫ్ బోర్డ్ నిర్ణయం ఆమోదంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇరువురి స్నేహితం చాలా గొప్పదనం ప్రదర్శించిందని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ప్రళయతాండవం సృష్టించ బడిన కరోనా మహమ్మారిని ముస్లిం సమాజానికి రుద్ది తీవ్ర కుట్రలు పన్నిన చరిత్ర కేంద్ర ప్రభుత్వానిదన్నారు.ప్రస్తుత రాజకీయ నాయకులలో ఇద్దరు ప్రధాన నాయకులు ఇంచుమించు 75 సంవత్స రాలకు దగ్గరవుతున్న వృద్ధాప్య వయసులో హత్యకాండను ప్రేరేపిస్తున్నారని తీవ్రంగా

- మిగతా 2లో..

రాజకీయ స్వలాభాల కోసం రాక్షసులను తయారు చేస్తున్నారు

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు

వృద్ధ వయసులో హత్యాకాండను ప్రేరేపిస్తున్నారు

మనుషులు ముదిరితే మానవత్వం దిగజారుతుంది

దొరతనం గెలుపా దొడ్డిదారి గెలుపా ఎటు పొంతన పడటంలేదు

ఎన్నికల ముందు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఓటర్ జాబితాల లిస్టు తారమారుకు కారకులెవరు

ఈడి,ఐటీ దాడులు,అక్రమ కేసులు తప్ప అభివృద్ధి శూన్యం

మతాల ముసుగులో మాఫియాలను తయారు చేస్తున్నారు

స్వేచ్ఛ,సమానత్వాన్ని సమూలంగా నాశనం చేస్తున్నారు

పైన పటారం లోన లొటారం చివరి దశలో కూడా మారని స్వార్థం

డాక్టర్ బరిగెల శివ

## డిజిటల్ మీడియాను బలోపేతం చేయండి

### టిటిడికి అంచనాల కమిటీ సిఫార్సు

**తిరుపతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను బలోపేతం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానంనకు అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు సూచించారు. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళిని రాత్రి 10 వరకు వినిపించాల న్నారు. తిరుపతి పద్మావతి అతిథి గృహంలో తితిదే నిర్వహణపై అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు, తితిదే అధికారులు సమీక్ష నిర్వహించారు. భక్తులకు తితిదే అందిస్తున్న సేవల వివరాలను అంచనాల కమిటీ- తెలుసుకుంది. సేవలపై అంచనాల కమిటీ- ఛైర్మన్ జోగేశ్వరరావు సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సభ్యులు సూచించారు.

## రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

### మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి

### జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ

6



## కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోంది

### అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు

### 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే

### డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# చివరి దశలో చరిత్ర హీనత

మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తామని కలిబొల్లి మాటలు చెప్పి అధికారంలోనికి వచ్చిన ప్రభుత్వాలు ప్రజలను మోసగిస్తే సొంత కుటుంబ సభ్యులను మోసగించినట్లేనని భారత రాజ్యాంగ విలువలు బలంగా హెచ్చరిస్తున్నాయన్నారు. మనుషులు ముదిరితే మానవత్వం దిగజారుతుందని ప్రస్తుత దేశ రాజకీయాల్లో నాయకుల స్వార్థం ముదిరిపోయిందన్నారు. ఎన్నికల హామీలను విడమరచి మతకల్లోలాలను రెచ్చగొడుతుండడం భారతదేశ సంస్కృతికి పూర్తిగా విరుద్ధమన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే స్టీల్ ప్లాంట్ ను వేలానికి వేసే కుట్రను కేంద్రం ప్రయత్నించినప్పుడు కూటమి ప్రభుత్వం దగ్గరుండి సహకరించగా ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ సుప్రీంకోర్టులో కేసు వేసి నిలుపుదల చేసి స్టీల్ ప్లాంట్ కు ఆంధ్ర ప్రజలకు రక్షణగా నిలిచారన్నారు. భారతదేశం ఆర్థిక నష్టాల్లో కొట్టుమిట్టాడుతుండగా దేశంలో మతకల్లోలాలు,మతోన్మాదుల వికృత చేష్టలు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నాయన్నారు. దేవుని నమ్మడంలో విశ్వాసం,బలమైన నమ్మకం ఉండాలిగానీ స్వార్థం, అవిధేయత ,అణిచివేత, ప్రాణ నష్టం చేకూర్చడం లాంటివి ఉండకూడదన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నియమావళిని గుప్పిట్లో పెట్టుకుని దొరతనంగానో...దొంగతనంగానో... గెలుపోటములను శాసించే స్థాయికి భారతదేశ ఎన్నికల నియమావళి కొనసాగుతున్నట్లుగా ప్రపంచ దేశాలు బలంగా నమ్ముతున్నాయన్నారు.దేశంలో సుమారుగా రెండు వందల పది లక్షల కోట్ల వరకు అప్పు పెరిగిపోతుండడం దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తుందన్నారు. మతాల ముసుగులో మాఫియాలను తయారు చేయొద్దని ప్రభుత్వాలను హెచ్చరించారు. దేశవ్యాప్తంగా నిత్యవసరాల ధరలు నింగికెక్కిపోయాయని దానినే అభివృద్ధి అంటూ ప్రచారాలు చేసుకోవడంలో ప్రభుత్వాలు తమకు తాము చిత్తశుద్ధిని దిగజార్చుకొని పనిచేస్తున్నాయన్నారు. దక్షిణ రాష్ట్రాల్ని దోచిపెట్టి ఉత్తర రాష్ట్రాలకు పెడుతున్నారని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆర్థిక బడ్జెట్లతో పాటు ఆయా రాష్ట్రాలకు అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్న నిధులు నిర్మొహమాటంగా వెల్లడిస్తున్నాయన్నారు. ఒక జడ్జ్ ఇంట్లో నోట్ల కట్టలు లభ్యమైతే చర్యలు తీసుకోలేని దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారగా సుమారుగా 16 లక్షల కోట్ల రుణాలను పారిశ్రామికవేత్తలకు మాఫీ చేసినట్లుగా మూడవసారి పరిపాలన కొనసాగిస్తున్న ప్రభుత్వ లెక్కలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయన్నారు. ఇదే ప్రశ్నను అమెరికా ప్రెస్మీట్లో ఒక జర్నలిస్టు ప్రధాని మోడీని ప్రశ్నించగా బిక్క మొఖం వేసుకున్నారన్నారు. రైల్వే వ్యవస్థను ముందుకు నడప లేకపోవడం, ఎయిర్లైన్ వ్యవస్థను ముందుకు నడపలేకపోవడం, బిఎస్ఎన్ఎల్ వ్యవస్థను ముందుకు నడపలేకపోవడం, ఎల్ఐసి వ్యవస్థను ముందుకు నడపలేకపోవడం, బ్యాంకు రుణాలను ఎగ్గొట్టే విధంగా పారిశ్రామికవేతలకు సహకరిస్తుండడం ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని సమస్యలు భారతదేశాన్ని వెంటాడుతూ వెనక్కి నేడుతుండగా దేశ ప్రధాని భారతదేశాన్ని ముందుకు తీసుకుపోదామనడంలో భయంకరమైన కుట్రలు దాగున్నాయన్నారు. కేంద్రం ఏం చెప్పినా తూచా తప్పకుండా చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం అండదండగా నిలబడుతుంటే దానికి భిన్నంగా ప్రజాభిప్రాయాలకు దగ్గరగా పాలను కొనసాగిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ససేమీరా అంటూ మొండికేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా ప్రతిపక్ష పార్టీని లేకుండా చేస్తామని కుట్రలు పన్నుతుండడం దేశద్రోహమన్నారు. కరోనా సమయంలో దేశ ఆర్థిక మాన్యతను పూర్తిగా దెబ్బతీసిన ప్రధాన నాయకులు పారిశ్రామికవేత్తల ఆస్తులు ఎందుకు అన్ని రేట్లు పెరిగాయో దేశ ప్రజలకు బహిరంగంగా సమాధానం చెప్పాలన్నారు.1817లో సమాన హక్కు సమాన చర్యలు అనే చట్టం రూపొందించబడటం వల్ల మతోన్మాదుల ఆగడాలు అడ్డుకట్ట వేయబడ్డాయన్నారు. అంతకుముందు ఎన్ని ఘోరాలు ఎన్ని నేరాలు చేసిన ఉన్నత వర్గాలపై కేసులు ఉండేవి కావన్నారు.1819లో శూద్రుల వధువులు బ్రాహ్మణులతో వివాహమైన మొదటి మూడు రాత్రులు గడపాలని ఆచార చట్టాన్ని నిర్మూలనకు తెచ్చి చట్ట సవరణ చేస్తూ దానిని అబోలిషన్ చేయడం వల్ల నేటి శూద్రులు బట్ట కట్టుకొని బ్రతుకుతున్నారన్నారు. గుజరాత్ రాష్ట్రంలో ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ అనే చట్టాన్ని 2021లో అమన్మెంట్ చేసి దానిని ఉత్తరాది రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ప్రయోగించాలని కుట్రలు పన్నుతూ బలవంతపు మత మార్పిడి అనే పదాన్ని ఉపయోగిస్తూ దేశ ప్రజల రక్షణను దేశ ప్రజల శాంతికి విఘాతం కలిగించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వ పాలన సంవత్సర కాలానికే ఇంచుమించు 10 సంవత్సరాల వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. కేంద్రం నుండి నిధులు చేస్తున్నామని రోడ్ల మరమ్మత్తులు అభివృద్ధి పనుల నిర్మాణం చేపడుతున్నామని ప్రజలను నమ్మవలగుతూ లోలోపల విపరీతమైన అవినీతికి పాల్పడుతున్నారని రాష్ట్రంలో సంవత్సర కాలంలో చేసిన అప్పుల పరంపర బయటకు తెస్తుందన్నారు.జెమిలి ఎన్నికలలో దక్షిణ రాష్ట్రాలన్నీ ఒకే తాటిమీద నిలబడగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కేంద్రానికి సహకరించడం విడ్డూరంగా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తక్కువ అంచనా వేసి ఇష్టరాజ్యమైన పరిపాలనను కొనసాగిస్తే రానున్న కాలంలో రాజకీయ ప్రళయతాండవాన్ని సృష్టించే నాయకునిగా నిలబడగలడనే సంగతిని మర్చిపోవద్దన్నారు. రాష్ట్ర పరిపాలనను అభివృద్ధి పథంలో నడిపించడం అంటే పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి ప్రపంచ మేధావిని కిరాతకంగా చంపించి సునాయాసంగా వ్యక్తిగత సాధారణ యాక్సిడెంట్ గా చిత్రీకరించినట్లు కాదన్నారు.ఉత్తరాది రాష్ట్రాల మెప్పుకోసం పాస్టర్ ప్రవీణ్ పగడాలను కిరాతకంగా చంపించిన సంఘటన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఏదో ఒక రోజు కచ్చితంగా కూల్చేస్తుందని మర్చిపోవద్దన్నారు. భారతదేశాన్ని దిశా నిర్దేశం చేయగల అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీంకోర్టు న్యాయ సలహాదారుల సహాయ,సహకారాలు లేకుండా కేవలం ఒక పాస్టర్ ప్రవీణ్ పగడాల భారతదేశం పురాతణ చరిత్రను ఆధారాలతో సహా నిరూపించగల సమర్థతను బలపరిచినందునే హత్యాకాండను ప్రేరేపించారని తీవ్రంగా ఖండించారు. మన మేదైతే తలపెడతామో దానినే అనుభవిస్తామని గుర్తుకు పెట్టుకోవాలన్నారు. రాజకీయ చివరి దశలోనైనా దేశ ప్రజలకు భద్రత కల్పించి ,రక్షణ కల్పించి,మతాల ముసుగులో రాజకీయ ప్రస్థానాలను దూరంచేసి అన్ని మతాల ప్రజలకు సమరక్షణను కల్పించే విధంగా పరిపాలన కొనసాగించాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసును దగ్గరుండి పోరాటం చేస్తున్న జై భీమ్ సంస్థపై విషంకక్కుతున్న చిల్లర వెధవల్లారా నిజాయితీని అడిగినందుకు న్యాయం కోసం పోరాటం చేసి ప్రవీణ్ పగడాల కుటుంబంతో పాటు క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తున్నందుకు ఇలాగే చిల్లర మెసేజ్లు ,బూతు కామెంట్స్ పెడుతూ ఫోన్ కాల్స్ తో బెదిరిస్తాం అనుకుంటే మీ బాబులు దిగివచ్చిన భయపడే వ్యక్తులం కాదన్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. పెద్దపెద్ద రాజకీయ నాయకులకే బండబూతులతో సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నప్పటికీ పోలీసు వ్యవస్థలు సరైన రీతిలో కఠినమైన చర్యలు తీసుకోలేకపోతుండడం గంజాయిగాళ్లు, తాగుబోతులు చిల్లర వెధవలు ఎక్కువై సమాజాన్ని నాశనం చేస్తున్నారన్నారు. దేశ రక్షణకు భంగం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత పోలీసు వ్యవస్థదేనన్నారు. దేశవ్యాప్తంగా శాంతిని బలపరచడం కోసం ముందుకు వస్తున్న ప్రభుత్వాలతో కలిసి పని చేయగలమని హామీ ఇచ్చారు.

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

**రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా**

**గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## వక్ఫ్ చట్టంలో తప్పులుంటే చెప్పండి

**వెంటనే రాజీనామా చేస్తానన్న జగదాంబికా పాల్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

వక్ఫ్ (సవర) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. కాగా.. సవరణలోని వివిధ అంశాలకు సంబంధించి పిటిషన్లలో అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశపై తాజాగా వక్ఫ్ చట్టంపై ప్రశ్నలు లేవనెత్తే వారి కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ జాయింట్ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ స్పందించారు.ఈ చట్టంలో ఒక్క తప్పు తేలితే, తాను తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జాతీయ మీడియా సంస్థతో జగదాంబికా పాల్ తన భావాలను పంచుకున్నారు. రాజకీయ పార్టీలు ఓటు- బ్యాంకు రాజకీయాల కోసం ఇలా చేస్తున్నాయి. ముస్లింలను సంతృప్తిపరిచే రాజకీయాలు సరికాదు. నేను ఎలాంటి రాజకీయాలతో ప్రేరణ పొందలేదు. పూర్తి నిష్పాక్షికతతో పనిచేస్తున్నాను. వక్ఫ్ సవరణ బిల్లుకు ముందు బీజేపీ 38 సమావేశాలు నిర్వహించింది, అన్ని ప్రశ్నలు నిరాధారమైనవి. కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లలో కొత్త బిల్లు ప్రకారం.. వక్ఫ్ బోర్డులో హిందువులను ఎలా చేరుస్తారనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించిన ప్రశ్నలను సుప్రీంకోర్టు కూడా లేవనెత్తింది. ముస్లింలను హిందూ సంస్థలలోకి అనుమతిస్తారా? అని ప్రశ్నించింది. ఈ అంశంపై స్పందించిన జగదంబికా పాల్.. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల ఉనికిని ఇప్పటికే నిర్ణయించామని చెప్పారు. వక్ఫ్ బోర్డు ఒక చట్టపరమైన సంస్థ.. మతపరమైన సంస్థ కాదని జగదంబికా పాల్ స్పష్టం చేశారు.

## గాంధీలది త్యాగాల కుటుంబం

**వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం**

**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

## ఎమ్మెల్యేలలకు కేటాయించిన భూములు స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమమెల్యలేఏ, ఐఎఎస్, ఐపిఎస్లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటు పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్ను ఏర్పాటు- చేస్తామన్నారు. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

**దాల్మియా సిమెంట్ ఆస్తులను అటాచ్ చేసిన ఇడి**

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

జగన్ అక్రమాస్తుల కేసులో కీలకపరిణామం చోటుచేసుకుంది. దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు- హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు- అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

## మోడీ పర్యటనతో ఏర్పాట్లలో ప్రభుత్వం

**మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని**

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.

## లిక్కర్ కేసు విచారణలో మిథున్ రెడ్డికి ఊరట

**లాయర్ను అనుమతించాలన్న వినతికి హైకోర్టు ఓకే**

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

లిక్కర్ స్కాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది ఇదే కేసులో శుక్రవారం విచారణకు హాజరు కావాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే.. కానీ, ఒకరోజు ముందుగానే సిట్ విచారణకు వస్తానని విజయసాయిరెడ్డి సమాచారం ఇవ్వడం.. సిట్ అంగీకరించడం జరిగిపోయాయి.. అయితే విజయసాయి గురువారం సిట్ విచారణకు డుమ్మా కొట్టారు. మరోవైపు, ఏపీ హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డికి స్వల్ప ఊరట దక్కింది.. ఎంపీ మిథున్రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. లిక్కర్ స్కాంలో సిట్ విచారణకు న్యాయవాదిని అనుమతించింది.. అయితే, విచారణ సమయంలో స్టేట్మెంట్ రికార్డు చేయటంలో జోక్యం చేసుకోవద్దని ఆదేశాలు ఇచ్చింది హైకోర్టు.. స్టేట్మెంట్ ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి లాయర్ కోరగా.. విజిబుల్ సీసీ కెమెరాలు ఉన్న చోట విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించింది.. కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని కూటమి నేతల ఫిర్యాదుతో విచారణ మొదలు కావటం.. ఓ సిట్ ను విచారణకు నియమించటం.. గత పదినెలలుగా విచారణ సాగుతూనే ఉన్న విషయం విదితమే.. అయితే, కూటమి ప్రభుత్వానికి ఊహించని విధంగా మాజీ వైసీపీ కీలక నేత సాయిరెడ్డి మద్యం కేసులో కర్త, కర్మ, క్రియ మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ చేసిన లీక్స్ ఏపీ పాలిటిక్స్ లో ప్రకంపనలు సృష్టించాయి.. అంతేకాదు, మద్యం కేసులో విచారణకు వస్తే తనకు తెలిసిన సమాచారం మొత్తం సిట్ అధికారులకు ఇస్తానని గతంలోనే సాయిరెడ్డి ప్రకటించారు..

## అరటి రైతులను ఆదుకోండి

**దెబ్బతిన్న ప్రాంతాల్లో ఎంపి మిథున్ పర్యటన**

**కడప,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

కడప జిల్లా లింగాల మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి పంటలను కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎకరాకు 14 వేల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తోందని, ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చవుతోందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.14,000 నేలకొరిగిన అరటి చెట్లు తొలగించడానికి అయ్యే కూలీలకు కూడా సరిపోదన్నారు. అరటి రైతులను ప్రభుత్వం అని విధాలుగా ఆదుకోవాలని అవినాష్ రెడ్డి కోరారు. ప్రభుత్వం వెంటనే రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు- బీమా ఇవ్వాలి. అకాల వర్షాలకు 750 ఎకరాలలో అరటి పంటకు తీవ్ర నష్టం జరిగింది. గత మూడు వారాలలో 2150 ఎకరాలలో అరటి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం ఎకరాకు రూ.14 వేల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తోంది. ఒక ఎకరా అరటి సాగుకు రైతుకు లక్ష నుంచి ఒకటిన్నర లక్ష వరకు ఖర్చవుతోంది. ప్రభుత్వం ఇచ్చే రూ.14000 నేలకొరిగిన అరటి చెట్లు- తొలగించడానికి అయ్యే కూలీలకు కూడా సరిపోదు. పంట నష్టం అంచనా లోపు భూయిష్టంగా ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి !

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు..గవర్నర్ వ్యవస్థ కావచ్చు..ఇలా అనేక త చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించు కుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు... వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇప డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లు గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి. ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు...మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది. గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్వయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతా యని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు- పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

## కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

**బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ**

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

# కడియం లక్ష్యంగా బిఆర్ఎస్ విమర్శలు

**పరస్పర విమర్శలతో రాజకీయ కాక**

జనగామ,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయం వేడెక్కింది. నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కడియం కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ నేతలు విమ్మలకు పదను పెడుతున్నారు. ప్రధానింగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు అదేపనిగా విమర్శలు చేయడం, దానికి ధీటుగా కడియం శ్రీరి ఎదురదాడికి దిగడంతో రాజకీయం రక్తి కడుతోంది. ఇంతకాలం వరకూ భాయ్ భాయ్ అంటూ తిరిగిన నేతలు.. ఒక్కసారిగా మెడలో కండువా మారడంతో బద్ధ శత్రువులైపోయారు. మొన్నటి వరకూ కలుపుగోలుగా తిరిగిన నేతలు మాటల దాడి చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపీ సీటు విషయంలో పార్టీ మారిన కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలో కడియం శ్రీహరికి డాక్టర్ రాజయ్య సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. త్వరలో కడియం విదేశీ ఆస్తుల వివరాలు బయటపెడతానన్నారు. కడియంపై మాజీ మంత్రి దయాకర్ రావు సెటైర్లు వేశారు. కడియం జీవిత చరిత్ర మొత్తం తన చేతిలో ఉందన్నారు. టైం వచ్చిన రోజు బయటపెడతాన్నారు. కడియం శ్రీహరి వల్ల కాంగ్రెస్‌కి త్వరలో పెనుప్రమాదం పొంచి ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2, 3 నెలల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌కు ఉప ఎన్నికలు వస్తాయంటున్నారు. సుప్రీం తీర్పుతో కడియంకు కూడా నోటీసులు వస్తాయన్నారు. ఆయన మాజీ కాక తప్పదని అంటున్నారు. అయితే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్యపై మండిపడ్డారు కడియంశ్రీహరి. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పల్లా లంచాలు తీసుకుంటే.. దళితబంధులో రాజయ్య లంచాలు తీసుకున్నారని ఆరోపించారు కడియం. వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్సెస్ కడియం అన్నట్లుగా మారింది రాజీయం. కడియం టార్గెట్‌గా బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలెట్టారు. ఈవిమర్శల దాడి ముందుముందు ఇంకెత వరకూ వెళ్తోందో చూడాలి.



# 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం

**రక్తం గడ్డకట్టక పోవడం కూడా ఓ రకం వ్యాధే**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్) :**

ఏటా ఏప్రిల్ 17న ప్రపంచ హిమోఫిలియా దినోత్సవ జరుపుకుంటారు. హిమోఫిలియా వ్యాధి మరియు ఇతర రక్తస్రావ లోపాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం... ఏప్రిల్ 17 నే ఎందుకు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియా ను స్థాపించిన ఫ్రాంక్ ష్నాబెల్ ఏప్రిల్ 17 న జన్మించాడు. ఈయన జ్ఞాపకార్థం ఈయన పుట్టినరోజైన ఏప్రిల్ 17 ను ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. హిమోఫిలియా అంటే.. మనిషికి గాయం అయినప్పుడు రక్తం కారుతుంది. అయితే, కొంతసేపటి తరువాత రక్తం గడ్డకట్టుతుంది. రక్తం గడ్డకట్టకుండా, రక్తం కారడాన్ని హిమోఫిలియా అంటారు. హిమోఫిలియాను ప్రధానంగా రెండు రకాలుగా విభజించుకోవచ్చు. హిమోఫిలియా ఎ రకంలో ఫ్యాక్టర్ 8 లోపం, బి రకంలో ఫ్యాక్టర్ 9 లోపం కనబడుతుంది. దాదాపు 90శాతం మందిలో ఎ రకమే కనబడుతుంది. మరో 9 శాతం మందిలో బి రకం, మిగతా ఒక శాతం మందిలో ఫ్యాక్టర్ 11, 5 లోపం వంటి ఇతరత్రా రకాల హిమోఫిలియా కనబడుతుంది. 70 శాతం వంశపారంపర్యంగానూ, 30 శాతం ఆకస్మిక జన్యు మార్పిడి కారణంగా, పుట్టుకతో వచ్చే ఈ వ్యాధి వలన వ్యాధిగ్రస్తులు ఏటా పెరుగుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. ఎక్కువ శాతం మగపిల్లలోనే ఈ వ్యాధి ఉంటుంది. ప్రతి పదివేల మందిలో ఒకరికి ఈ వ్యాధి ఉంటుంది. వ్యాధిని గుర్తించడం ఎలా.. రక్తం గడ్డకట్టకపోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణం. శరీరంలో గాయాలు అయినప్పుడు, ఏదైనా శస్త్ర చికిత్స జరిగినప్పుడు, ప్రమాదాలు జరిగినపుడు రక్తం గడ్డకట్టకుండా నిరంతరంగా రక్తం స్రవించడం, గాయాలు మానకపోవడం, ముక్కు నుండి రక్తం కారడం, చిగుళ్లు, మల, మూత్రం ద్వారా రక్తం స్రవించడం. సమస్య తీవ్రంగా ఉన్నవారిలో ఇంజెక్షన్ తీసుకున్న చోట పెద్దగా ఉబ్బటం, అక్కడక్కడా చర్మం నల్లగా కమిలినట్టు కనిపించటం వంటివీ వేధిస్తుంటాయి. కొందరికి ఎలాంటి కారణం లేకుండానే ఉన్నట్టుండి ఒంట్లోనూ రక్తస్రావం కావొచ్చు. ఇలా కండరాల్లోకి, కీళ్లలోకి రక్తస్రావం కావటం వల్ల తీవ్రమైన నొప్పి, వాపుతో పిల్లలు విలవిల్లాడిపోతారు. తరచుగా రక్తస్రావమైతే కీళ్లు పెద్దగా ఉబ్బి, ఆకారం మారిపోవచ్చు. ఈ అవకరం శాశ్వతంగానూ ఉండిపోతుంది. కాబట్టి దీనిపై అవగాహన కలిగి ఉండటం అవసరం. గాయం నుంచి స్రవిస్తున్న రక్తం ఎంతకీ గడ్డకట్టకపోతే, ఐసు గడ్డను గాయంపై పూసి, తక్షణమే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

# తిరుమల పవిత్రతకు అపచారం చేసిన వైకాపా

**ఆనాటి ఘటనలు మరువక ముందే గోశాల వ్యవహారం**

**వైకాపా నేతల తీరుపై మండిపడ్డ ఆనం**

**నెల్లూరు,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. గతంలో చేసిన పాపం ఇంకా వారిని వెన్నాడుతోంటే..గోశాల వ్యవహారంతో తప్పిదం కప్పిపుచ్చుకోవాలన్న నాటకాలకు తెరతీసారని మండిపడ్డారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆనం.. వైకాపా నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తితిదే పాలకవర్గాన్ని అవమానిస్తూ దూషించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం మానేసి బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. తిరుమల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తిరుమల బ్రహ్మోత్సవాల సమయంలో ఒక రకంగా.. ముక్కోటి ఏకాదశి సమయంలో మరో విధంగా, ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామివారి కల్యాణం సందర్భంగా.. ఇలా ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని లేవనెత్తి అనవసర విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు గోశాలపై పడ్డారు. ఇదంతా చూస్తుంటే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై నిందలు మోపడమే పనిగా పెట్టు-కున్నారని అర్థమవుతోంది. బుధవారం సీపీఐ జాతీయ నాయకులు నారాయణ గోశాలకు వెళ్లారు. అక్కడ ఎలాంటి సమస్యలు లేవు, అంతా సజావుగా ఉందని చెప్పారు. వైకాపా నాయకులు మాత్రం సవాళ్లు చేస్తున్నారు. గోశాలలో కొన్నిసార్లు గోశాలలో సహజ మరణాలుంటాయి. వాటిని కూడా పాలకమండలి, రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి తితిదే ఛైర్మన్‌గా చేశారు. తితిదేను దోచేశారు. ఆలయం నిధులను సీసీ రోడ్ల పేరుతో దోచేశారు. దేవస్థానాన్ని అడ్డుగా పెట్టు-కొని రూ. వందల కోట్లు- దోచేశారు. కూటమి ప్రభుత్వాన్ని తప్పుపట్టే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారు. లేదంటే సవాళ్లు విసురుతున్నారు. కరుణాకర్ రెడ్డికి విజ్ఞత లేదు. మీ పునాదులు కదిలిపోయాయి. మీగురించి ఆలోచించే వారు లేరు. ఆచారాలు, తితిదే విధానాల పట్ల తప్పుడు ఆలోచనలు మంచిది కాదు' అని ఆనం హెచ్చరించారు.

## కాశ్మీర్‌పై మరోమారు పాక్ ప్రేలాపనలు

**దానిని విస్మరించలేమన్న పాక్ ఆర్మీ చీఫ్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

భారత్ గతంలో చేసిన తప్పిదాల కారణంగా కాశీ÷-మర్ విషయంలో నేటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. అనేక సందర్భాల్లో పాక్‌ను కట్టిపడేసే అవకాశం వచ్చినా, బంగ్లా విముక్తి సమయంలో అవకాశం వచ్చినా చేజార్చుకుంది. ఆక్రమిత కాశ్మీర్‌ను ఆనాడే లాగేసుకుని ఉంటే ఇవాళ ఈ సమస్య ఉండేది కాదు. ఇవన్నీ మరచి పాక్ తన వక్రబుద్ధిని వదలుకోవడం లేదు. అంతర్జాతీయ వేదికలపై ఎన్ని సార్లు ఎదురుదెబ్బలు తాకినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. అదేపనిగా కాశ్మీర్ విషయంలో నానా గడ్డి కరుస్తోంది. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్‌ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని వక్ర బుద్ధి మారడం లేదు. తాజాగా పాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మునీర్ మాట్లాడారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు- కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందని మాట్లాడారు. ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్‌కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్‌కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. దీనిపై తరచూ పాక్ ఇదే విధంగా మాట్లాడుతోంది. నిజంగానే ఆక్రమిత కాశ్మీర్ గురించి మనం పోరాటం చేస్తే తప్ప ఇది సమసి పోయేలా లేదు. పాక్‌ను ఎండగట్టాలంటే ఆక్రమిత కాశ్మీర్ గురించి పోరాడాలి. అప్పుడే పాక్‌ను కంట్రోల్ చేయగలమని గుర్తించాలి.

## నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

ఏటా ఏప్రిల్ 18న ప్రపంచ వారతస్వ దినోత్సవాలు జరుపుకుంటున్నాం. పురాతన కట్టడాల పరిరక్షణ కోసం ఏటా ఏప్రిల్ 18వ తేదీన వారసత్వ కట్టడాల పరిరక్షణ, వారసత్వ కట్టడాలను రక్షించుకోవాలని అవగాహన, ప్రచారం కోసం 1982లో మొదట ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ మోనుమెంట్స్ అండ్ సైట్స్ (ఐకోమస్) ప్రారంభించగా, దాన్ని యునెస్కో 1983లో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కట్టడాల్లో ఉత్సవాలను నిర్వహిస్తోంది. గతంలో రామప్ప నిర్మించి 800 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో ఆల యంలో ఉత్సవాలు నిర్వహించగా యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా ప్రకటించిన తర్వాత రామప్పతోపాటు దేశంలోని 40 ప్రపంచ వారసత్వ కట్టడాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక నుంచి ఏటా రామప్పలో ఉత్సవాలు జరుగనున్నాయని గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు. ఆదేశిక సూత్రాల్లోని వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న అప్పటి భారతదేశ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ -ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు-చేసింది. ఈ ఇంటాక్ సంస్థకు దేశవ్యాప్తంగా 190 చాప్టర్లు ఉన్నాయి. దీనికితోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

**కడ్డీల రూపంలోకి దేవాలయ బంగారం**

**వేయికిలోల బంగారాన్ని కరిగించి డిపాజిట్**

**చెన్నై,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

తమిళనాడులోని వివిధ ఆలయాలకు చెందిన బంగారాన్ని ప్రభుత్వం కడ్డీల రూపంలోకి మార్చింది. దీనిని ఆయా బ్యాంకుల్లో నిల్వ చేశారు. 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన, నిరుపయోగంగా ఉన్న 1,000 కిలోలకు పైగా బంగారు వస్తువులను కరిగించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. వాటిని 24 క్యారట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు- తెలిపింది. తద్వారా ఏటా రూ.17.81 కోట్లు వడ్డీ రూపంలో ఆదాయం వస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి ద్వారా వచ్చే వడ్డీని సంబంధిత ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. హిందూ , దేవాదాయ శాఖకు సంబంధించిన ఓ విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరు చొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు- చేశామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోని మరియమ్మన్ ఆలయం నుంచి గరిష్ఠంగా 424 కేజీల బంగారం వచ్చినట్లు- ప్రభుత్వం వెల్లడించింది. హెచ్‌ఆర్‌సీఈ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది. నిరుపయోగంగా ఉన్న వెండి, బంగారాలతో వడ్డీ ద్వారా ఆదాయం సమకూర్చాలన్నదే తమ లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఆలయాల అభివృద్ధికి అవకాశం ఏర్పడనుందని పేర్కొంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో మణికంఠ గ్రామైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాదిన్నర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళలకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళ్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వం అన్నారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటామని తెలిపారు. ?సన్నరకం వడ్లకు క్వింటాకు రూ. 500/- రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా నా డయల్ యువర్ ఎమ్మెల్యే 80961 07107 కాల్ చేసి నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పల్లె దయాకర్, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బండ రత్నకర్, గ్రామ జయగిరి పార్టీ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, పీడీ మేన శ్రీను, డీపిఎం ప్రకాష్, ఎపిఎం ప్రభాకర్, సీసీ సదానందం, ఎఈఓ సుమన్, సీఏలు మమత, కోమల, అధ్యక్షులు కొల లావణ్య, కోమల, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రవీందర్, మండల గ్రామ స్థాయి నాయకులు నేదునూరి సునీల్, కార్యకర్తలు, గ్రామస్తులు రాజ్ కుమార్, హేమంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి గొప్ప చట్టం

**హసన్ పర్తిలో ఈ నూతన చట్టంపై అవగాహన సదస్సులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు**

**హన్మకొండ జిల్లా(హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గొప్పదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని బాలాజీ గార్డెన్స్లో భూభారతి చట్టం, రైతుల చుట్టం భూభారతి చట్టంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి-నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. నూతన చట్టానికి సంబంధించిన ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భూ సమస్యల పరిష్కారం, యాజమాన్య హక్కుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చాలామంది నూతన భూభారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. నూతన చట్టం గురించి, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన భూ సమస్యలపై ఆర్డీఓ రాథోడ్ రమేష్, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్ సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ధరణి విషయమై ఒక మాటిచ్చారని, ధరణి స్థానంలో ఇచ్చిన మాట ప్రకారం రైతులు, ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూభారతి ని తీసుకువచ్చారని అన్నారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు. భూమిని రైతులు, ప్రజలు ప్రాణప్రదంగా చూసుకుంటారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతుల కంట కన్నీరు పెడితే రాజ్యానికి అరిష్టమంటారని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని చెప్పారు. భూ పంచాయతీలు చేయవద్దని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. భూములకు సంబంధించిన అంశాలపై తనకు అవగాహన ఉందని, పలు సెక్షన్లు తెలుసునని అన్నారు. న్యాయంగా ఉన్న మీ సమస్యల పరిష్కారం కోసం నిలబడతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూసమస్యలు వస్తున్నాయని, వాటిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని, చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు జిల్లాలో తొలిసారిగా హసన్ పర్తిలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టంలో భూ సమస్యల పరిష్కారం కోసం కొత్త రూల్స్ వచ్చాయన్నారు. నూతన చట్టం రూల్స్ గురించి తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లకు, ఆర్ఐలకు కలెక్టరేట్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు ఏవైతే ఉన్నాయో ఇప్పుడు వచ్చిన కొత్త చట్టంలో ఎలాంటి హక్కులు ఉన్నాయనేది తెలియజేసేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు, ప్రజలు ఇంతకు ముందు ధరణిలో ఎలాంటి హక్కులు ఉన్నాయి, ఇప్పుడు భూభారతి చట్టంలో ఎలాంటి రైట్స్ ఉన్నాయనేది అడిగారని, అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్డీఓ, తహసీల్దార్ లు వివరించారని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను తెలియజేసేందుకు కరపత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. సర్వేయర్లతోపాటు లైసెన్సుడ్ సర్వేయర్లను భూ సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకునేందుకు చట్టం అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అనురాధ, నాయబ్ తహసీల్దార్ రహీమ్, ఆర్ఐలు ఫాజిల్, ప్రసాద్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ తంగళ్ల పల్లి తిరుపతి, కార్పొరేటర్ దివ్యరాణి, పిఎసిఎస్ ఛైర్మన్లు బిల్లా ఉదయ్ రెడ్డి, మేర్గు రాజేష్ గౌడ్, చల్లా గోపాల్ రెడ్డి, ఇతర అధికారులు చుంచు శ్రీనివాస్, అనిల్, దేవిక, రాజులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల రైతులు దావ రవి, విజయ్ కుమార్, తిరుపతి, వెంకటస్వామి, ప్రజలు పాల్గొన్నారు.



# పరకాలలో పోలీసులకు పట్టుబడిన గంజాయి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి పరకాల పట్టణంలో గంజాయి విక్రయిస్తూన్న ముగ్గురు వ్యక్తులను పరకాల పోలీసులు అరెస్ట్ చేశారు 3లక్షల5వేల 900రూపాయల విలువ గల 6కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరకాల, ఒడిషా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన నిందితులు ఒడిషా గంజాయి తక్కువ ధరకు కొని పరకాల పట్టణంలో అధిక ధరకు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారని పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు.



# ఏసీబీకి చిక్కిన అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రూ.70 వేలు లంచం తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ ఏసీబీకి చిక్కారు. శ్రీనివాస్ చార్మినార్ జోన్ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. చాంద్రాయణగుట్ట సర్కిల్లో రూ.45 లక్షల మొక్కల కాంట్రాక్టు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.2,20,000 లంచం డిమాండ్ చచేశారు. రూ.70 వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే!

**కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోంది.**
**నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లు చార్జిషీట్‌లో పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నాయిని..**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గారిపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ.. దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్య బద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు. మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపి. కావ్య, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, పులి రాజు, బంక సరళ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బొమ్మతి విక్రం, అంబేద్కర్ రాజు, గుంటి స్వప్న, రహీమున్నిస్సా బేగం, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, పల్లె రాహుల్ రెడ్డి, అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్, మహమ్మద్ ఖుర్షీద్, కొంటె సుకన్య, మాదిశెట్టి సతీష్, లహరి, గాండ్ల స్రవంతి, లహరి, బైరబోయిన రమేష్, నేహల్, ఇప్ప శ్రీకాంత్, ఎస్. కుమార్ యాదవ్, ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్, తడక సుమన్, మధు, సంగీత్, దొంగల కుమార స్వామి, సిరిల్ లారెన్స్, ఝూన్సి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తరగతులు ప్రారంభం

**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**

మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఒంటిమామిడిపల్లిలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తరగతులు మొదలయ్యాయి.నేటి కాల మాన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే జిల్లా కు అయిదు పాఠశాలలను ఎంపిక చేసి ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి మరియు శిక్షణా కేంద్రం హైదరాబాద్ లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.పాఠశాలలో 30 కంప్యూటర్లతో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ఇప్పటికే అందుబాటులో ఉండడం తో ఈ పాఠశాలను ఎంపిక చేసి,విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన కంప్యూటర్ విద్యను, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు చేపడుతున్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులుకు ఎఐ ద్వారా గణితం, సైన్స్ మరియు ఆంగ్ల భాషలలో ఇంకా మంచి విషయాలు తెలుసుకునే అవకాశం లభిస్తుంది.ఈ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ క్లాసుల ప్రారంభోత్సవానికి మండల విద్యా శాఖ అధికారి పులి ఆనందం,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్,వైస్ చైర్మన్ గోనె రాజు,సభ్యులు కరుణాకర్, రాజు, సలహాదారు మొహమ్మద్ రఫీ,పాఠశాల ప్రాధానోప్యాయులు మంద సదానందం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళా హక్కుల పరిరక్షణ యాత్రకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు





**స్వాగతం పలికిన జిల్లా కమిటీ మహిళల హక్కుల రక్షణ కోసం ఉద్యమిస్తాం**
**కేవీపీఎస్ హనుమకొండ జిల్లా ప్రదాన కార్య దర్శి మంద సంపత్ డిమాండ్.**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

డా బిఆర్ అంబెడ్కర్ జయంతి14, 20వరకు రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత మహిళా సంఘాము ఎఐడిడబ్ల్యూఎ ఆద్వెర్యంలో బసు జాత కార్య క్రమము పూలే, అంబేద్కర్ వ్యాధిలో యాత్ర సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ రథసారథిగా అన్ని జిల్లాలో తిరుగుతూ గురువారం హనుమకొండ జిల్లాకు చేరుకుంది. ఈ యాత్రకు బృందానికి చైరస్తాలో పూల దండలు బ్ల్యూటవల్స్ తో స్వాగతం పలికిన అనంతరం మంద సంపత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ రాష్టంలో కాగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు ఇంటికీ పరిమితం అయిన మహిళలకు తమహక్కులను కాపాడుతమని మహిళలను ఆర్దకంగా రాణిస్తామని అనేక వాగ్దానాలు చేశారు. కానీ దేశంలో రాష్టంలో మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది అంతే కాకుండా మహిళలకు ఇంటి నుండి మొదలుకొని బయటి సమాజంలో పనీ చేసినా, ప్రయాణం చేసినా, చదువు కున్న, ఉద్యమం, ఉద్యోగరిత్యా అన్నిరంగాల్లో వివక్షతకు గుర్తిపు లేక గురి అవుతున్నారు అదేవిదంగా అన్నీ రంగాల్లో ఎక్కడ చూసినా అవమనలతో పాటూ హత్య చారాలు, దాడులు మనాబంగాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పాలక వర్గాలు షీ టీమ్, సీసీ, క్రైం సకీయ, లాంటివితో పాటూ దిశ, నిర్భయ, లాంటి చట్టాలు అమలు కావడం లేదన్నారు. ఇప్పటి అయినా భారత రాజ్యగంలో కల్పించిన స్త్రి, స్వేచను చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ పురుషుడితో సమానంగా మహనీయులు పూలే, అంబేద్కర్ పోరాడి సాధించుకున్న హక్కులను అమలు చేయాలని జరిగేలా చూడాలని మాహిళా రక్షణ చట్టాలను ఏలాంటి ఆటంకాలు కలుగకుండా చూసేవిదంగా చర్యలూ చెప్పట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మను ధర్మ శాస్త్ర రాజ్యాంగాన్నీ ఆములు చేయాలని బీజేపీ ప్రభుత్వం చేస్తుంది అని రాజ్యాంగ లేకుంటే పూర్తి స్థాయిలో ప్రజల జీవన విధానాన్ని కె ప్రమాదం అని భారత రాజ్యాంగాన్నీ కాపాడు కొవడంకోసం భవిష్యత్ లో ప్రజా సంఘాల ను కలుపుకొని ఐక్య కార్యాచరణ ఉద్యమాలు చేయాలని వారు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిస్ జిల్లా అధ్యక్షుడు ఓరు గంటి సాంభయ్య, ఉపాధ్యక్ష లు దూడ పాక రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు రేణుకుట్ల చెందర్, కోడెపాక సద్దయ్య,శీలం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థుల అభివృద్ధి విశ్వవిద్యాలయ పురోగతి

**క్రీడా సాంస్కృతిక రంగాల్లో విద్యార్థుల అభివృద్ధి చెందాలి**
**విద్యార్థుల గుర్తింపు కోసం నిర్వహించిన కార్యక్రమం అభినందనీయం**
**విద్యార్థుల అభివృద్ధి విశ్వవిద్యాలయ అభివృద్ధి**
**కేయూ వీసి ఆచార్య ప్రతాపరెడ్డి**
**కేయూ ప్రిన్సిపల్ ఆచార్య టీ. మనోహర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మమతను అభినందించిన వీసీ రిజిస్ట్రార్**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

“కష్టించేతత్త్వం, లక్ష్యంపై నిలకడగా ప్రయత్నం చేయటం” విజయానికి సోఫానం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ ఆడిటోరియం ఏప్రిల్ 17 వ తేది (గురువారం) ఉదయం, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ అద్యక్షతన నిర్వహించిన “అన్యువల్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ గాల %-% 2025” లో ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, కష్టించే తత్త్వం, పట్టుదల, అకాడమిక్స్ పై పట్టు, పెద్ద లక్ష్యం, జీవన నైపుణ్యాలు విజయమార్గాన్ని సుగమం చేస్తాయి అన్నారు, ప్రతి విజయం మనల్ని ప్రోత్సహించాలి, ఓటమి మనకు కొత్త పంథా చూపాలి అన్నారు, న్యాక్ ఎం విశ్వవిద్యాలయము ను అకాడమిక్ గా మరింత ముందుకు తీసుకోని పోవాలి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కుడా విద్యార్ధి దశలో అవసరం అన్నారు, గౌరవ అతిదిగా విచేసిన ప్రముఖ సిని గేయ రచయత, గాయకుడూ మిట్టపల్లి సురేందర్ తన పాటలతో ఆడిటోరియం లో ఉర్రూతలూగించి మాట్లాడుతూ సమాజ మార్పు విద్యార్థుల తోనే సాధ్యం అన్నారు, రైతులు, తల్లి తండ్రులు, గురువులు పట్ల కృతజ్ఞత బావం కలిగి ఉండాలి అన్నారు, సామజిక మాధ్యమాల పట్ల జాగురుకత తో ఉండాలి అన్నారు, సమాజం పట్ల బాధ్యత తో ఆలోచించాలి, మీ శక్తిని మీరు నమ్మాలి, మీ ప్రస్థానం మీరే మొదలు పెట్టాలి, ఉన్నతంగా ఉండాలి, ఉన్నతంగా ఆలోచించాలి అన్నారు, మరో గౌరవ అతిది ఇండియన్ కబడ్డీ టీం పూర్వపు హెడ్ కోచ్ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చదువుకు టాలెంట్ కి సంబంధం లేదు అన్నారు, విద్య నేర్పిన టీచర్ లను మరువవద్దు అన్నారు, మనలో ఉన్న ప్రత్యేకత ను నిరూపించుకోవాలి అన్నారు, యూనివర్సిటీ విద్య టర్నింగ్ పాయింట్ అని మరువవద్దు అన్నారు, క్రీడలు చాల గొప్పవి అన్నారు, ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ బి. రమ, డాక్టర్ బి. సుకుమారి, డాక్టర్ ఎం.నవీన్, డాక్టర్ చిర్రా రాజు, కే. అనితారెడ్డి, పుల్లురి సుధాకర్ తో పాటు వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు, కాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ వందన సమర్పణ గావించారు, కాలేజీ డే సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటిల, సాంస్కృతిక పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు, సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్నారు.

## సొరగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

అచ్చంపేట : శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు.

## విశ్వ విద్యాలయ మహిళా కళాశాలలో పూర్వ విద్యార్థుల సంబరాలు





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ బిడ్డగా, ఒక మహిళా లోక్ సభ సభ్యురాలుగా గర్వపడుతున్నాను. మహిళా కళాశాల అభివృద్ధికి కృషిచేస్తానని డా. కడియం కావ్య వరంగల్ లోక్ సభ సభ్యురాలు ముఖ్య అతిదిగా పాల్గొని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నరని కాకతీయ విశావిద్యాలయం పాలక మండలి సభ్యురాలు డా. కే. అనిత రెడ్డి లెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా కళాశాలలో 9 కోర్సులు కొనసాగుతున్నయి. ఈ కళాశాలలో ఇప్పటి వరకు 3,115 మంది విద్యార్థులు చదువు పూర్తి చేసి, వివిధ రంగాలలో స్టిర పడ్డారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. మధు శ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కే. రాజేందర్, కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే రాజిరెడ్డి, ఆచార్య డి సక్రియ, ఆచార్య ఎం. సత్యవతి, కళాశాల అధ్యాపకులు డా. కే. భాగ్య లక్ష్మి, డా. కే. లలిత కుమారి, డా. కే. కవిత, డా. ఏ. రవిందర్, డా. కుమారస్వామి, డా. కే. రామ్మోహన్, డా. కే. కవిత, కే. సంధ్యరాణి, డా. వి. నాగరాజు, డా. టీ. అన్నపూర్ణ, డా. డి. సుజాత, డా. పి. రాజేందర్, డా.రాజేంద్ర ప్రసాద్, డా. రజని కుమార్, సురేష్ అధ్యాపకేతర సిబ్బది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట లోని ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను, విటుడులను వరంగల్ టాస్కోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాలలోకి వెళ్ళగా నర్సంపేట వరంగల్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన ఇంట్లో ఇతర ప్రాంతాల నుండి మహిళలను రప్పిచ్చి కొంతకాలంగా అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో గురువారం రోజున కేసనపల్లి విక్రమ్(36) తండ్రి సత్యనారాయణ నర్సంపేట, కొయ్యల రమేష్(35) తండ్రి సుదర్శన్ భానోజీపేట నర్సంపేట, కొయ్యల నితిన్(19) తండ్రి రమేష్ భానోజిపేట. ఇద్దరు మహిళతో ఒప్పందము కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళలను కాపాడి, నిర్వాహకురాలు అయిన గిన్నారపు ఉమ(30) భర్త కుమారస్వామి నర్సంపేట వరంగల్ జిల్లాను తదుపరి విచారణ నిమిత్తం నర్సంపేట పోలీసులకు అప్పగించారు. వీరి వద్ద నుండి రూ. 2750/-, కండోమ్ పాకెట్స్ -1000, డిస్కొవర్ బైక్ -1, హెచ్ఐవి HIV పరీక్ష నిర్ధారణ కిట్స్-29లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఏసీపీ ఏ.మధుసూదన్ టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్ వరంగల్ వెల్లడిస్తూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై పీడీ చట్టము అమలు చేయబడునని హెచ్చరించారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు కే శ్రీధర్, ఇన్స్పెక్టర్ టాస్కోర్స్, టీం మెంబెర్స్ డబ్ల్యూఏఎస్ఐ రాజేశ్వరి హెడ్ కానిస్టేబుల్ ఓ. కృష్ణ, కానిస్టేబుల్స్ బి.రాజు, కే. నరేష్, ఎం. గణేష్ లను టాస్కోర్స్ ఏసిపి మధుసూదన్ అభినందించారు.

## విజయ డైరీలో అధికారి మనోజ్ కుమార్ ఆగడాలు

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



సహకార సంఘం నుంచి విజయ డైరీకి డిప్యుటేషన్ పై వచ్చిన అధికారి మనోజ్ కుమార్ యూనియన్ లీడర్లు మరి కొందరు అధికారులతో కలిసి నేను చెప్పిందే వేదం, నేను రాసిందే శాసనం అని కార్మికులను హింసిస్తున్నారు. ఉద్యోగుల గత అనుభవం, ఉద్యోగుల క్వాలిఫికేషన్ ఏ మాత్రం సంబంధం లేకుండా ఆఫీసర్ రిఫర్ చేసి ఐదు వేలు చేతిలో పెడితే ఉద్యోగుల ట్రాన్స్ఫర్, యూనియన్ లీడర్ నీ ప్రశ్నిస్తే ఒక రెండు వేలలో యూనియన్ లీడర్లు మనోజ్ కుమార్ కి సమర్పించి సంబంధిత ఉద్యోగిని ట్రాన్స్ఫర్ చేసి ముప్ప తిప్పలు పెట్టిస్తున్నారు. కొత్తగా నియమితులు ఆయన ఎండి పిఏ కూడా యూనియన్ నుంచి ముడుపులు అందుకొని గత అనుభవం ఏమి లేని ఒక ఇంజినీర్ ను నియామకం చేశారు. ఇంకా అప్పటి నుండి, మనోజ్ కుమార్ ఆగడాలు మరి తీవ్ర స్థాయికి చేరాయి. ప్రతిఘటించిన కార్మికులను సంబంధిత అధికారులు ఇవ్వడం అంతకి లొంగక పోతే సస్పెండ్ చేస్తా అని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. విజయ డైరీ యూనియన్ జెండాలు మార్చడం తప్ప కార్మికుల శ్రేయసు కోసం కృషి చేసిన దాఖలాలు ఏవీ ఇప్పటి వరకు లేవు. ఈ విషయం చైర్మన్, ఎండి దృష్టికి తీసుకెళ్లాల్సిన కార్మిక సంఘ నేతలు వెయ్యి రెండు వేలు ఆశ కి మనోజ్ కుమార్ కి సహకరిస్తున్నారు.మనోజ్ కుమార్ ఆగడాలు అరికట్టి కార్మికులకి న్యాయం చేయాలని బాధిత కార్మికులు కోరుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి





### మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి

### జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు- ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు-, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## జగన్ పాలన అంతా చీకటి మయం

### గ్రావెల్ పనులను ప్రారంభించిన మంత్రి

**భీమవరం,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

నాడు జగన్ పాలన చీకటి మయమైతే.. నేడు చంద్రబాబు పాలన స్వర్ణయుగమని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అభివర్ణించారు. గురువారం పాల్లకొల్ల నియోజకవర్గంలో 'మన రైతు,మన రామానాయుడు' కార్యక్రమంలో భాగంగా శివదేవుని చిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో రూ.1.71 కోట్లతో పంట కాలువల గ్రావెల్ రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..రాష్ట్ర బడ్జెట్లో జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు- కేటాయించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లష్కర్లకు..జగన్ ప్రభుత్వం ఎగ్గొట్టిన జీతం బకాయిలు చెల్లించడానికి రూ. 6.57 లక్షలు సీఎం చంద్రబాబు విడుదల చేశారని చెప్పారు. గత ఐదేళ్ల నుంచి పెండింగ్లో ఉన్న ఈఎన్సీ స్థాయి నుండి కింది స్థాయి ఉద్యోగుల వరకు.. దాదాపు 400 మందికి పదోన్నతుల కల్పించామని ఆయన వివరించారు. చీకటి ఒప్పందాలతో అంతర్జాతీయ స్థాయిలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అపఖ్యాతి పాలయ్యాడని విమర్శించారు. ఆ పార్టీ నేతలు విద్యుత్ బిల్లులపై మాట్లాడడం చూస్తే..దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.

## తిరుమల పవిత్రతపై నీతులా

### వైకాపా నేతలపై మంత్రి గొట్టిపాటి విమర్శలు

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

తిరుమల పవిత్రత గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి దర్శనానికి వస్తే.. డిక్లరేషన్ కూడా ఇవ్వకుండా సంప్రదాయాలు పాటించని వాళ్లు మాపై నిందలు వేస్తారా అంటూ మండిపడ్డారు. కుల మతాలను రెచ్చకొట్టి రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే సహించేది లేదంటూ వైసీపీ నేతలను హెచ్చరించారు. తండ్రి, బాబాయ్లను సైతం వదలకుండా మనుషులతో శవ రాజకీయాలు చేసి అభాసుపాలైన వాళ్లు ఇప్పుడు మూగ జీవాలను సైతం వదలట్లేదని విమర్శించారు. తిరుమల శ్రీవారి గోవులను కూడా తమ శవ రాజకీయాలకు వాడుకోవడం ఒక్క వైసీపీకే చెల్లిందంటూ ఆ పార్టీ నేతలపై గొట్టిపాటి రవికుమార్ నిప్పులు చెరిగారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధర్వంలో తిరుపతిలోని గోశాలలో భారీగా గోవులు మరణించాయంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. వీటిని టీ-టీ-డీ తీవ్రంగా ఖండించింది. సోషల్ మీడియా వేదికగా ఈ వ్యవహారంపై జరుగుతోన్న ప్రచారాన్ని సైతం ఖండించింది. ఈ నేపథ్యంలో వైసీపీ చేస్తున్న విష ప్రచారంపై ప్రభుత్వంలోని పలువురు మంత్రులు తమదైన శైలిలో వైసీపీ మండిపడుతూన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఏపి ప్రభుత్వం ఆర్డినెన్స్

### సిఎస్ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో గురువారం రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు- ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

## ప్రొద్దుటూరులో భారీగా నగలు స్వాధీనం

### 18 కిలోల ఆభరణాలను పట్టుకున్న పోలీసులు

**కడప,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో భారీగా బంగారం పట్టుబడింది. ప్రొద్దుటూరు ఆభరణాల తయారీకి, బంగారం క్రయవిక్రయాలకు ప్రతీతి. అయితే 18 కిలోల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆభరణాల విలువ దాదాపు రూ.15 కోట్లకుపైగా ఉంటుందని పోలీసుల అంచనా.గురువారం ప్రొద్దుటూరులోని రామేశ్వరం బైపాస్ రోడ్డులో పోలీసులు.. వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కారులో పలు సూట్ కేసుల్లో భారీగా బంగారాన్ని తరలిస్తున్నట్లు- వారు గుర్తించారు. ఆ క్రమంలో డ్రైవర్తో పాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారుతో పాటు వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఆ తర్వాత వారిని పోలీసులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా కారులో బంగారాన్ని లెక్కించగా.. 18 కేజీల ఉన్నట్లు లెక్క తేలింది. దీని విలువ రూ. 15 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ బంగారం హైదరాబాద్లోని ఓ నగల దుకాణానికి చెందినదని వారు పోలీసులకు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ బంగారానికి సంబంధించిన రసీదుల గురించి వారు ఆరా తీస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు తెలియ జేశారు. ఈ నేపథ్యంలో బంగారం నగల దుకాణం వారితో పోలీసులు మాట్లాడుతూన్నారు. బిల్లు ఉన్నాయా? లేదా అంటూ బంగారం దుకాణం యజమానులను ప్రశ్నిస్తున్నారు. ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించారు. అవన్నీ హైదరాబాద్లోని ఓ బంగారం దుకాణానికి చెందినవిగా గుర్తించారు. బంగారు ఆభరణాలతో పాటు లభించిన బిల్లులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. వీటిపై విచారణ జరిపి సక్రమమని గుర్తిస్తే వారికి అందచేస్తామని పోలీసులు తెలిపారు.

## బోరుగడ్డ అనిల్కు ఏపీ హైకోర్టు గట్టి షాక్

### వైద్య సర్టిఫికెట్ నకిలీదని గుర్తింపు

### డాక్టర్ వాంజ్మూలంనమోదు

**అమరావతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్) :**

నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైసీపీ కార్యకర్త, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్కు ఏపీ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. అతడి తల్లి అనారోగ్యంతో ఉన్నట్లు ఇచ్చిన సర్టిఫికేట్పై రాత, సంతకం తనది కాదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవ శర్మ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే పోలీసులకు వైద్యుడు ఇచ్చిన స్టేట్మెంట్ను బోరుగడ్డ అనిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్ రాఘవశర్మ వాంగ్మూలాన్ని ఓ జ్యుడిషియల్ ఫస్ట్ క్లస్ మేజిస్ట్రేట్తో రికార్డు చేయించి తమకు పంపాలని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఏపీ హైకోర్టు గురువారం ఆదేశించింది. అయితే ఇప్పటికే రికార్డు చేసి కోర్టు ముందుకు తెచ్చిన వైద్యుడి వాంగ్మూలం రికార్డును గుంటూరు జిల్లా ప్రదాన న్యాయమూర్తికి పంపాలని రిజిస్ట్రీని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఇక పిటిషనర్ బెయిల్ పిటిషన్పై విచారణ నిర్ణయాన్ని వెల్లడించాలని బోరుగడ్డ అనిల్ తరుపు న్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. అయితే ఈ అభ్యర్దనను హైకోర్టు నిర్దంద్వంగా తొసిపుచ్చింది. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంలో నిజానిజాలు తేలిన తర్వాతే బెయిల్ పిటిషన్పై విచారణ చేపడతామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ క్రమంలో ఈ కేసు విచారణను రెండు వారాల పాటు- వాయిదా వేస్తున్నట్లు- న్యాయమూర్తి ప్రకటించారు. ఇక బోరుగడ్డ అనిల్.. తన తల్లి గుండె సంబందిత వ్యాధితో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ గతంలో హైకోర్టుకు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొడిగించుకున్నట్లు- బోరుగడ్డ అనిల్పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో తాను ఎలాంటి సర్టిఫికేట్ ఇవ్వలేదని లలితా సూపర్ స్పెషాల్టీ హస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవశర్మ వెల్లడించారు. ఇక బోరుగడ్డ అనిల్పై కోర్టు దిక్కార చర్యలు ప్రారంభించాలంటూ అనుబంధ పిటిషన్ను ఏపీ హైకోర్టులో పోలీసులు తాజాగా దాఖలు చేశారు.

## భూమనను ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చింది

### టిడిపి నేతలకు మాజీమంత్రిరోజా సవాల్

**తిరుపతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

టిడిపి నేతల సవాల్కు వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సిద్ధమయ్యారని మాజీ మంత్రి రోజా తెలిపారు. గోవుల మృతిపై వివరించేందుకు భూమన కరుణాకర్ రెడ్డి టిటిడి గోశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రోజా మీడియాతో మాట్లాడారు. గోశాల వద్దకు వైసిపి నేతలను అనుమతించే దైర్యం టిడిపికి ఉందా? అని ప్రశ్నించారు. సవాల్ చేసిన వాళ్లే అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని చురకలంటించారు. కూటమి ప్రభుత్వంలో తిరుమల ప్రతిష్ట రోజు రోజుకు దెబ్బతింటోందని దుయ్యబట్టారు. సనాతన ధర్మం అంటే ఇదేనా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని రోజా నిలదీశారు. గోవుల మృతిపై కమిటీ- వేసి... తప్పు చేసిన వాళ్లను శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులను టిడిపి కార్యకర్తలాగా వాడుకొని తప్పుడు కేసులు పెడుతాం, జైల్లో పెడుతాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. వైకుంఠ ఏకాదశి క్యూలైన్ లో తొక్కిసలాట జరగడంతో భక్తులు చనిపోయారని, ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకున్నారా? సిఎం చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. తప్పు చేసిన వాళ్లని శిక్షించాలని కానీ ప్రశ్నించిన వారిని శిక్షిస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రూల్స్ వ్యతిరేకంగా పని చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. టిటిడి గోశాలలో గోవుల మృతిపై భూమన కరుణాకర్ రెడ్డికి టిడిపి నేతలు ఛాలెంజ్ విసిరారు. ఛాలెంజ్ స్వీకరించి టిటిడి గోశాలకి వెళ్లేందుకు భూమన సిద్ధం కావడంతో పోలీసుఉ అడ్డుకున్న విషయం తెలిసిందే.

## గ్లోబల్ యంగ్ లీడర్గా రామ్మోహన్ నాయుడు

### వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ జాబితాలో ప్రకటన

### తనకు దక్కిన అరుదైన అవకాశమన్న రామ్మోహన్

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో తెదేపా ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వ ప్రతిభ కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఇందులో ఎపి నుంచి రామ్మోమన్ నాయుడు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ' యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. యంగ్ గ్లోబల్ లీడర్గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్గా ఎంపిక కావడం ఏపీకి, భారత్కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## ఎస్వీ గోశాలపై బురదజల్లే యత్నం

### భూమన తీరుపై మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యేలు

**తిరుపతి,ఏప్రిల్17(జై భీమ్ న్యూస్):**

ఎస్వీ గోశాలపై వైకాపా నేతల ఆరోపణలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉన్నాయని కూటమి నేతలు విమర్శించారు. వైకాపా హయాంలో తితిదేలో ఎన్నో అక్రమాలు జరిగాయన్నారు. తిరుపతిలోని ఎస్వీ గోశాలలో కూటమి ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్రెడ్డి, తితిదే సభ్యుడు భానుప్రకాశ్రెడ్డి తదితరులు వెళ్లారు. గోశాలకు వెళ్తామని వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి.. మరోవైపు కూటమి నేతలు పరస్పరం సవాళ్లు విసురుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు కల్పించుకుని భారీ సంఖ్యలో కార్యకర్తలు లేకుండా కేవలం గన్మెన్లు, వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే వెళ్లాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలో కూటమి నేతలు అక్కడికి వెళ్లారు. మరోవైపు భూమన కరుణాకర్రెడ్డి పెద్ద ఎత్తున వైకాపా కార్యకర్తలతో బయల్దేరడంతో ఇంటివద్దే ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్రెడ్డి, ఆరణి శ్రీనివాసులతో పాటు- తితిదే సభ్యుడు భాను ప్రకాశ్రెడ్డి తదితరులు వెళ్లారు.అనంతరం అక్కడి నుంచే భూమన కరుణాకర్రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని.. క్షేత్రస్థాయికి రావాలని కోరారు. ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్రెడ్డి, కలికిరి మురళీమోహన్ భూమనకు ఫోన్ చేశారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని ఆయన్ను కోరారు. ఎమ్మెల్యేల ఫోన్ నేపథ్యంలో గోశాలకు వస్తానని భూమన తెలిపారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాక్ ఇచ్చిన బీసీసీఐ

ఢిల్లీ క్యాపిటల్స్ బుధవారం సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. అయితే ఈ మ్యాచ్ తర్వాత బీసీసీఐ ఢిల్లీ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై భారీ జరిమానా విధించింది. మ్యాచ్ జరుగుతున్న టైంలో అంపైర్‌తో ఆయన వాదించారు, ఆ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో చర్యలు తీసుకున్న బీసీసీఐ మునాఫ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరినామా విధించింది. ఐపీఎల్ విడుదల చేసిన ప్రకటనలో," బుధవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ సమయంలో ఐపీఎల్ నియమాలను ఉల్లంఘించినందుకు ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌పై మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. అతనికి ఒక డిమెరిట్ పాయింట్ కూడా ఇచ్చారు. ఆట స్ఫూర్తికి వ్యతిరేకంగా మునాఫ్ పటేల్ ఆర్టికల్ 2.20 కింద లెవెల్ 1 నేరం చేసినట్లు అంగీకరించాడు. మ్యాచ్ రెఫరీ శిక్షను అతను అంగీకరించాడు. నియమాల లెవెల్ 1 ఉల్లంఘనకు, మ్యాచ్ రెఫరీ తీర్పే ఫైనల్."వీడియోలో మునాఫ్ పటేల్ నాలుగో అంపైర్‌తో ఏదో విషయం గురించి అసంతృప్తిగా ఉన్నట్లు, బిగ్గరగా వాదించినట్లు కనిపిస్తోంది. మునాఫ్ బౌండరీ లైన్‌లో కూర్చొని ఉన్నాడు, ఢిల్లీ ఆటగాళ్ళు కొందరు డ్రింక్ బాటిల్స్‌తో నిలబడి ఉన్నారు. డ్రింక్స్‌తో ఆటగాళ్లను గ్రౌండ్‌లోకి అనుమతి ఇవ్వకపోవడంపై మునాఫ్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగినట్టు తెలుస్తోంది. వాళ్ల ద్వారా కీలకమైన సందేశాన్ని మైదానంలో ఉన్న కెప్టెన్‌కు చేరవేయాలనుకున్నాడు కానీ అది వీలుపడలేదు. అయితే ఢిల్లీ క్యాపిటల్స్ తమ





అద్భుతమైన బౌలింగ్ ద్వారా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. రాజస్థాన్ చివరి ఓవర్‌లో గెలవడానికి 9 పరుగులు అవసరం, కానీ స్టార్క్ భయంకరమైన బౌలింగ్‌తో జట్టు విజయాన్ని అడ్డుకున్నాడు. ఆ తర్వాత జరిగిన సూపర్ ఓవర్‌లో స్టార్క్ కేవలం 11 పరుగులు ఇచ్చాడు, దాన్ని ఢిల్లీ 4 బంతుల్లో ఛేదించి అద్భుతమైన విజయం సాధించింది.సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ రాయల్స్ ను ఢిల్లీ క్యాపిటల్స్ ఓడించింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఢిల్లీ మొదట ఆడి 188 పరుగులు చేసింది, దానికి ప్రతిస్పందనగా యశస్వి జైస్వాల్, నితీష్ రాణా రాజస్థాన్ జట్టు తరపున అర్ధ సెంచరీలు సాధించారు. కానీ తర్వాత బ్యాటర్లు సరిగా ఆడకపోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 188 పరుగులు మాత్రమే చేయగలిగింది.

అటువంటి పరిస్థితిలో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. దీనిలో రాజస్థాన్‌ను ఢిల్లీ 2 పరుగుల తేడాతో ఓడించింది.మ్యాచ్ తర్వాత మాట్లాడిన సంజూ సామ్‌సన్ మాట్లాడుతూ.. ఈ ఓటమిపై ప్రభావం ఎలా ఉంటుందో రేపు చూద్దామన్నాడు. నిజంగా బాగా బౌలింగ్ చేసామని. అయితే ఢిల్లీ కొన్ని సార్లు ఆధిపత్యం చూపిందని తెలిపాడు. మ్యాచ్ ఇలా సూపర్ ఓవర్ రావడానికి బౌలర్లు, ఫీల్డర్లదే క్రెడిట్ అన్నారు. కచ్చితంగా గెలుస్తామని అనుకున్న టైంలో స్టార్క్ వేసిన ఓవర్ మ్యాచ్‌ను మార్చేసిందని అభిప్రాయపడ్డాడు. సూపర్ ఓవర్‌కు మ్యాచ్ వచ్చేసరికి గట్టిగానే కొట్టాలని నిర్ణయించాం. కానీ అంతకంటే కఠినమైన ప్లాన్ వాళ్ల వద్ద ఉంది. మా నుంచి మ్యాచ్‌ను స్టార్క్ లాక్కున్నాడని అన్నాడు.

## మ్యాచ్‌ను మలుపుతిప్పిన స్టార్క్

నరాలు తెగే ఉత్కంఠ మధ్య బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుత విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ను మలుపు తిప్పిన బౌలర్ గా మిషెల్ స్టార్క్ ను అభివర్ణించవచ్చు. మ్యాచ్ ఆఖరి ఓవర్ బౌల్ చేసిన స్టార్క్.. రాజస్తాన్ రాయల్స్ బ్యాటర్లను అద్భుతంగా కట్టడి చేశాడు. విజయానికి చివరి ఓవర్లో కేవలం 9 పరుగులు కావాల్సి ఉండగా, ఎక్కువ భాగం యార్కర్లు, టైట్ బౌలింగ్ తో 8 పరుగులే ఇచ్చాడు. దీంతో నాలుగేళ్ల తర్వాత ఐపీఎల్లో ఒక మ్యాచ్ టై అయ్యి, సూపర్ ఓవర్ కు దారి తీసింది. ఈ సూపర్ ఓవర్లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్స్ కేవలం 11 పరుగులే చేసింది. అనంతరం సెకండ్ బ్యాటింగ్ చేసిన ఢిల్లీ బ్యాటర్లు నాలుగు బంతుల్లోనే టార్గెట్ ను ఫినిష్ చేశారు. దీంతో ఈ మ్యాచ్ ను ఢిల్లీ కైవసం చేసుకుంది. ఈక్రమంలో ఐదు విజయాలతో పాయింట్ల పట్టికలో తొలి స్థానాన్ని దక్కించుకుంది. ఇక చివరి ఓవర్, తర్వాత సూపర్ ఓవర్లో కలిపి మూడు రనౌట్లు రాయల్స్ కొంపముంచాయి. ముందుగా 20వ ఓవర్ ఐదో బంతికి రెండు పరుగులకు అవకాశమున్నా, ధ్రువ్ జురెల్ దాన్ని తిరస్కరించాడు. ఆ తర్వాత బంతిని స్టార్క్ యార్కర్ వేయగా, కేవలం ఒక్క పరుగుకే అవకాశముంది. రెండో పరుగు కోసం ప్రయత్నించిన జురెల్ రనౌటయ్యాడు. ఇక సూపర్ ఓవర్ లో తొలి మూడు బంతులకు 9 పరుగులు సాధించిన రాయాల్స్ కు నోబాల్ రూపంలో అనుకోని వరం వచ్చింది. తర్వాతి బంతి ఫ్రీ హిట్ కాగా, స్టార్క్ దాన్ని వైడ్ గా వేశాడు. ఈ బంతికి లేని పరుగుకు ప్రయత్నించి రియాన్ పరాగ్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాతి బంతికి స్ట్రైక్ కి వచ్చిన హిట్ మెయర్ .. బంతిని బౌండరీ లైన్ వద్దకు పంపి, రెండు పరుగులకు ప్రయత్నించాడు. అయితే కాస్త ఉదాసీనంగా పరిగెత్తిన యశస్వి జైస్వాల్ రనౌటయ్యాడు. ఇక పరాగ్, జైస్వాల్ రనౌట్లను చేసి మరోసారి మ్యాచ్ ను స్టార్క్ మలుపు తిప్పాడు. ఈ మ్యాచ్ లో కేవలం ఒక్క వికెట్ తీసిన స్టార్క్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరుజట్లు కలిపి దాదాపు మూడు అర్థ సెంచరీల వరకు నమోదైనా స్టార్క్ నే ఈ అవార్డు వరించింది. 20 వ ఓవర్ తోపాటు సూపర్ ఓవర్ ను అద్భుతంగా బౌలింగ్ చేయడం, రెండు రనౌట్లలో పాలు పంచుకోవడంతో మిషెల్ నే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా ఎంపిక చేశారు. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. తమ జట్టు యంగ్, అనుభవజ్ఞులతో నిండి ఉందని, జట్టులో మంచి వాతావరణం ఉందని స్టార్క్ ఆనందం వ్యక్తం చేశాడు. కెప్టెన్ గా అక్షర్ పటేల్ జట్టును అద్భుతంగా నడిపిస్తున్నాడని, కుల్దీప్ యాదవ్ సూపర్ గా బౌలింగ్ చేస్తున్నాడని, ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్ ల అనుభవం చాలా ఉపయోగ పడుతోందని ప్రశంసించాడు. ఇక ఈ మ్యాచ్ లో విజయం ద్వారా ఈ సీజన్ లో ఐదో గెలుపును నమోదు చేసిన తొలి జట్టుగా నిలిచిన ఢిల్లీ.. పాయింట్ల పట్టికలో టాప్ లేపింది.



## ఐపీఎల్ చరిత్రలో ఎన్ని సూపర్ ఓవర్ మ్యాచ్‌లు

ఐపీఎల్ 2025లో తొలిసారిగా బుధవారం రాత్రి సూపర్ ఓవర్ జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ టై అవ్వడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించారు. ఐపీఎల్‌లో 17 సీజన్లు జరిగాయి. ఇప్పుడు 18వ సీజన్ జరుగుతోంది. అయితే ఇప్పటి వరకు 14 మ్యాచ్‌లలో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఐపీఎల్‌లో మొదటి సూపర్ ఓవర్ మ్యాచ్ 23 ఏప్రిల్ 2009లో జరిగింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు తొలిసారిగా సూపర్ ఓవర్ ఆడాయి. ఇరు జట్లు కూడా 20 ఓవర్లలో 150 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. సూపర్ ఓవర్‌లో మొదటి బ్యాటింగ్ చేసిన కోల్‌కతా ఆరు బంతులు ఆడి 16 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దాన్ని రజాస్థాన్ నాలుగు బంతుల్లోనే ఛేదించి విజయం సాధించింది. యూసుఫ్ పఠాన్ ఆ జట్టును గెలిపించాడు.

12 మార్చి 2010లో కింగ్స్ పంజాబ్ %శ×%, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య చెన్నైలో సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. ఇరు జట్లు ఇరవై ఓవర్లలో 136పరుగుల మాత్రమే చేశాయి. దీంతో సూపర్ ఓవర్‌లో పంజాబ్ 18 పరుగులు చేసి విజయం సాధించింది.

16 ఏప్రిల్ 2013లో మరో సూపర్ ఓవర్ జరిగింది. ఇది బెంగళూరు, ఢిల్లీ డేర్‌డెవిల్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు 152 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. సూపర్ ఓవర్‌లో ఢిల్లీ ఇచ్చిన 12 పరుగులను రెండు బంతుల్లోనే చేసిన ఏబీ డివిలియర్స్ బెంగళూరును గెలిపించాడు.

19 ఏప్రిల్ 2013లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ మరో సూపర్ ఓవర్ ఆడారు. ఈ మ్యాచ్‌లో రెండు జట్లు 130 పరుగులు చేశాయి. సూపర్ ఓవర్‌లో బెంగళూరు ఇచ్చిన టార్గెట్‌ను హైదరాబాద్ ఆ లక్ష్యాన్ని ఈజీగా ఛేదించింది.

29 ఏప్రిల్ 2014లో రాజస్థాన్ రాయల్స్ కోల్‌కతా మధ్య జరిగింది మరో సూపర్ ఓవర్. రాజస్థాన్ రాయల్స్ 11 పరుగులు చేసి విజయం సాధించింది.

21 ఏప్రిల్ 2015లో కింగ్స్ పంజాబ్ %శ×%తో రాజస్థాన్ రాయల్స్ ఆడాల్సి వచ్చింది. అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ సూపర్ ఓవర్‌లో 12 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

29 ఏప్రిల్ 2017లో ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్ మధ్య సూపర్ ఓవర్ ఫైట్ జరిగింది. ఇందులో ముంబై 11 పరుగులు ఛేదించి విజయం సాధించింది.

2 మే 2019లో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ మధ్య సూపర్ ఓవర్ జరిగింది. ఇందులో ముంబై ఇండియన్ 9 పరుగులు చేసి విజయానికి చేరుకుంది.

8 మే 2019లో ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా మధ్య ఢిల్లీలో సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. ఇందులో ఢిల్లీ క్యాపిటల్స్ పది పరుగులు చేసి విజయం సాధించింది.

20 సెప్టెంబర్ 2020లో ఢిల్లీ క్యాపిటల్స్, కింగ్స్ పంజాబ్ దుబాయ్‌లో ఓ మ్యాచ్‌లో సూపర్ ఓవర్ ఆడాయి. ఇందులో ఢిల్లీ రెండు పరుగులు ఛేదించి విజయాన్ని ముద్దాడింది.

28 సెప్టెంబర్ 2020లో దుబాయ్‌లోనే జరిగిన రాయల్ ఛాలెంజర్స్, ముంబై మధ్య జరిగిన సూపర్ ఓవర్‌లో ఆర్సీబీ గెలిచింది.

18 అక్టోబర్ 2020లో కోల్‌కతా నైట్‌రైడర్స్ సన్‌సైజర్స్ మధ్య అబుదాబిలో సూపర్ ఓవర్ మ్యాచ్ జరిగింది. ఇందులో కోలకతా రెండు పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

18 అక్టోబర్ 2020లో అదే రోజు రాత్రి దుబాయ్‌లో జరిగిన మరో మ్యాచ్ కూడా సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే ఆ జట్లు రెండుసార్లు సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, ముంబై మధ్య జరిగిన మొదటి సూపర్ ఓవర్ టై అయింది. రెండు జట్లు కూడా ఐదేసి పరుగులు చేశాయి. దీంతో రెండో సూపర్ ఓవర్ ఆడించారు. దీంటో పంజాబ్ 11 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది.

8 అక్టోబర్ 2021లో మ్యాచ్ కూడా దుబాయ్‌లో జరిగింది. ఈమ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్, సన్‌రైజర్స్ సూపర్ ఓవర్ ఆడాయి. ఢిల్లీ మూడు పరుగులు చేసి విజయం సాధించింది.

బుధవారం రాత్రి ఆడిన సూపర్ ఓవర్‌తో పోల్చుకుంటే 15 సూపర్ ఓవర్లు జరిగాయి. ఇందులో 2020లోనే ఎక్కువసూపర్ ఓవర్‌లు జరిగిన సీజన్‌గా రికార్డు ఉంది. ఎక్కువ సూపర్ ఓవర్లు ఆడిన జట్టుగా ముంబై ఇండియన్స్ పేరున రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టు నాలుగు సూపర్ ఓవర్లు ఆడింది.

ఏంటీ సూపర్ ఓవర్

ఐపీఎల్‌లో మ్యాచ్‌లు టై అయినప్పుడు ఈ సూపర్ ఓవర్ ఆడాల్సి ఉంటుంది. రెండు జట్లు కూడా ఒక ఓవర్ బ్యాటింగ్ చేస్తాయి. క్లోజ్ ఫీల్డింగ్ పెట్టి ఆరు బంతులు వేయాల్సి ఉంటుంది. ఇలా రెండు జట్లకు ఛాన్స్ ఇస్తారు. ఎవరు ఎక్కువ స్కోర్ చేస్తారో వాళ్లను విజేతలుగా ప్రకటిస్తారు.

## ముగ్గురు క్రికెటర్లపై వేటు వేసిన బీసీసీఐ




టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది.ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్‌ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1–3 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్?లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ దస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్? మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్?, దస్కతే ఇద్దరూ గంభీర్?తో కలిసి ఐపీఎల్?లో కోల్?కతా నైట్ రైడర్స్? జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్? కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## స్టార్క్ వల్లే ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచాం

**ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్**




మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. అద్భుతమైన యార్కర్లతో మిచెల్ స్టార్క్ తమకు విజయాన్ని అందించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన అక్షర్ పటేల్.. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు.'అంతా బాగుంది. ముగింపు అదిరింది. మాకు దక్కిన ఆరంభం.. పవర్ ప్లేలో మేం ధారళంగా పరుగులివ్వడంతో.. మేం కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయాల్సిందని నేను భావించా. కానీ టైమ్ ఔట్‌లో కేఎల్ రాహుల్, పోరెల్.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పారు. 12, 13వ ఓవర్‌లో మాకు మూమెంటమ్ లభించింది. చివరికి మేం మంచి లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందు ఉంచాం. వికెట్ కాస్త స్టిక్కీగా ఉంది. కొత్త బ్యాటర్లకు వేగంగా పరుగులు చేయడం కష్టమైంది.రాజస్థాన్ పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేసింది. దాంతో మాలో కాస్త ఆందోళన నెలకొంది. మేం వెంటనే టైమ్ ఔట్ తీసుకున్నాం. మా వాళ్లకు ఒక్కటే చెప్పా. ఈ లక్ష్యాన్ని ఛేధించడం వారికి అంత సులువు కాదు. బౌండరీలు కొట్టడం చాలా కష్టం. కాబట్టి మనం మనమీద నమ్మకం ఉంచి వికెట్ తీసే ప్రయత్నం చేయాలి. నేను చెప్పినట్లుగానే సెట్ బ్యాటర్లు ఔటైన తర్వాత మాకు కొన్ని వికెట్లు దక్కాయి. కొత్త బ్యాటర్లు కంగారు పడ్డారు. వేగంగా పరుగులు చేయాలనే ఆలోచనతో మూల్యం చెల్లించుకున్నారు.ఈ ఏడాది నేను పెద్దగా రాణించలేదు. కానీ జట్టు విజయాలు సాధిస్తుండటంతో నా ఆత్మవిశ్వాసం సన్నగిల్ల లేదు. కానీ నేను నాయకుడిగా జట్టు విజయాల్లో భాగం కావాలని భావించాను. నేను నా విధానంపై ఫోకస్ పెట్టాను. దాంతో ఈ రోజు బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించగలిగాను. ఫైనల్ ఓవర్‌లో స్టార్క్ మాత్రమే రాణించగలడని నేను నమ్మాను. అతనే మమ్మల్ని గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అతను 20వ ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్ బౌలింగ్ చేశాడు. 12 బంతులకు 12 యార్కర్లు వేసాడు. అందుకే అతను ఆస్ట్రేలియా లెజెండ్ అయ్యాడు. గత మ్యాచ్ ఓడిపోవడం మాకు కలిసొచ్చింది.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు.18వ ఓవర్‌లో క్రీజులో సెట్ అయిన నితీష్ రాణాను ఔట్ చేసి మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్‌లో 8 పరుగులు మాత్రమే ఇచ్చిన అతను ఆఖరి ఓవర్‌లో 9 పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కచ్చితమైన యార్కర్లతో మ్యాచ్‌ను టైగా మార్చాడు. సూపర్ ఓవర్‌లోనూ యార్కర్లతో రాజస్థాన్ బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49), కేఎల్ రాహుల్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/32) రెండు వికెట్లు తీయగా.. మహీష్ తీక్షణ(1/40), వానిందు హసరంగా(1/38) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51), నితీష్ రాణా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్(1/23), కుల్దీప్ యాదవ్(1/33), మిచెల్ స్టార్క్(1/36) తలో వికెట్ తీసారు.

జై భీమ్
POWER OF PEOPLE

# ఓదెలకు సీక్వెల్‌గా..ఓదెల-2 మూవీ

## అరంధతి, అఖండల కలయికలా సాగినకథ

మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. -క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు- చేశారు. ద్వితీయార్థం పూర్తిగా భైరవి ÷ఎ తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశు పతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని మెచ్చే విధంగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు- ప్రేక్షకుడికి రుచించదు. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. అయితే కథనంలో బలం లేదన్న తీరు సగటు ప్రేక్షకుడు చర్చించుకోవడం గమనార్హం.




## కేరళ సినిమా అవార్డుల ప్రదానం

### ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు





తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.

## ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన

### జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు

స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.






## రజనీ కూలీకి తెలుగులో డిమాండ్

సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీక్రి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.




## ఓటిటిలోకి వచ్చేసిన శివంగి చిత్రం

యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పడే ఓటీటీలోకి వచ్చింది. 'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ- సంస్థ వెల్లడించింది.. అలాగే 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మహత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.